దాసనుకొని మోసపోయినవాళ్ళని తను ఎరుగుంది...దానికి తనయూనివర్సిటీక్లాసు మేటుపద్మసాక్ష్యము.

పాపము పద్మ!...తన ప్రాణస్నేహితురాలు. ఎంత చలాకీగావుండేది. ఎంత అందముగా వుండేది. ఎవరో ప్రేమించింది. అతను తనని అత్యధికముగా ప్రేమిస్తున్నానని యిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని చెప్పేది. కాని యింతలో గర్భవతి అయింది... ఆయువకుడు జారుకున్నాడు. ...అప్రదిష్ట అవమానము భరించలేక, తల్లిదండ్రులమొగము చూడలేక పద్మ విశాఖపట్నం సముద్రాన్ని ఆశ్రయించింది. ఆక్షణములో, పురుషులనీ సంఘాన్ని నలిపివేయాలన్నంత క్రోధము కల్గింది నళినికి.

తనూ యీ ప్రమాదములో పడేది! ... కాని తనకి దూరదృష్టి వుండడమువలన ఆ ప్రమాదము జరగలేదు. ఒకరోజున తన క్లాస్ మేటు ప్రభాకరము తనకో ప్రేమలేఖ వ్రాశాడు...ఎన్నో ఎన్నో వాగ్దానాలను చేశాడు. ఎంతవరకు అతను యీ వాగ్దానాల నిలుపుకోగలడన్న సందేహము ఆమెలో ప్రవేశించింది. మర్నాడు అతన్ని హోటలుకి పిలిచింది. విజిటింగ్ రూములో ఆ సమయానికి ఆ యిద్దరుతప్ప మరెవరూ లేరు.

"యీ పుత్తరాన్ని ప్రిన్సిపాల్ కి చూపిద్దామనుకుంటున్నాను. ఆపని మీతో చెప్పి చెయ్యడము మంచిదని మిమ్మల్ని పిలిచాను" అంది నళిని సీరియస్ గా మొగము పెట్టి.

తన ప్రేమ స్వీకరించబడినదని భావించి చక్కగా టాయి కట్టుకువచ్చిన ప్రభాకరము యీ సమాధానమువిని తెల్లబోయాడు. కానీ వెంటనే తెప్పరిల్లి..."నన్ను, నా వుత్తరాన్ని అపార్థము చేసుకుంటున్నారు. నా ప్రేమ నిశ్చలమయినది నిర్మలమయినది... మీరు నా జీవితాన్ని నాశనము చేయదలచుకుంటే సంతోషమే" అన్నాడు కన్నీరు పర్యంతమయి.

"అయితేనన్ను మీరు ప్రేమిస్తారన్నమాట. అంతేగా!" అంది [illegible]గా నళిని!

"అవును అవశ్య ఎవరిని ప్రేమించను" భావకవిత్వము మొదలెట్టాడు.

"సంతోషము. నిష్కంటకముగా ప్రేమించినందుకు కృతజ్ఞురాలిని. మీ ప్రేమని స్వీకరిస్తున్నాను. మిమ్మల్ని నేను ప్రేమిస్తాను' అంది నళిని.

"నన్ను ధన్యుణ్ణి చేశారు...నా లేఖని తిరస్కరించకున్న ధైర్యముతోనే యీ వుత్తరము వ్రాశాను" అన్నాడు...అప్పుడే ఏకవచనములో సంబోధన మొదలెట్టాడు.

"మనయిద్దరమూ ఒకరి నొకరు అంత ప్రేమించుకున్న తర్వాత వెంటనే పెళ్లి చేసుకోవల్సిందే! యిక నేను హోస్టలులో వుండను. యిక చదువూ చదవను, యిద్దరము వేరే కాపురము పెడదాము. మిమ్మల్ని సేవిస్తూ నా జీవితముగడిపివేస్తా"నంది.

అతను యీ పరిణామము వస్తుందని కల కనలేదు. అప్పుడే పెళ్లా!..."ముందు మన చదువు తర్వాత మన పెళ్లి. చదువుఅయ్యేదాకా పెళ్లిమాట ఎత్తకు డియర్." అన్నాడు.

"సరే!... చదువు అయినతర్వాత ... నిన్నే పెళ్లి చేసుకుంటానని లేనియెడల నాకు పదివేల రూపాయలు యిచ్చుకుంటానని, వ్రాతపూర్వకముగా, న్యాయశాస్త్రరీత్యా చెల్లేటట్టు వ్రాసి యివ్వగలరు? రేపు కాలేజీలో మన స్నేహితులుముందర మనయిద్దరము పెళ్లి చేసుకోబోతున్నామని బాహాటముగా ప్రకటిద్దాము. అంగీకరిస్తారు ఏం!" అని ఛాలెంజి చేస్తున్నట్టు అడిగింది.

అతనికి నోటిమాట రాలేదు..."నిర్మల ప్రేమకి షరతులా దేవీ!" అన్నాడు అతను ఆమె ఛాలెంజీ ఎదుర్కొనలేక

"దేవీ! దయ్యాము కట్టి పెట్టు...నేనడిగేది షరతుకాదు హామీ... మీరు దీనికంగీకరించరని నాకుతెలుసు. సమయమువస్తే నాకర్మకి నన్ను వదిలి వేసి మీరు తప్పుకుంటారనీ తెలుసు. యిక దయచెయ్యండి. యిదిగో యిది మీ వుత్తరము ... చించేస్తున్నాను...."అంటూ చింపి ముక్కలు ముక్కలు చేసి...తను వెళ్లిపోయింది.

యీ జీవితములోకూడా తను ప్రేమించేందుకు ఎవరూ లేరు. తనకి యిక పెళ్లి!! అయినా తనకన్న ఎక్కువ చదువున్నవాడు, ఉద్యోగస్థుడు కావాలిఅనుకోవడము వలన తనకి పెళ్లి జరగడములేదు. తనకన్నా తక్కువస్థితిలోవాడినయితే!... పిచ్చికాని పెళ్లాము తనకన్న ఎక్కువ చదువుకుని ఎక్కువ సంపాదించడానికి ఎవడయినా ఒప్పుకుంటాడా?... ఏదో తనసరించి తెలిసినవాడయితే ఒప్పుకోవచ్చు! ఆ సమయములోనే నళినికి రవి గుర్తుకువచ్చాడు.

* * *

రవి ఇంటరువరకు తనసహాధ్యాయి. తన యింటికివచ్చి తను చదువుకుంటూ తన పాఠాలు విపులముగా బోధపరిచేవాడు. తెలివిగలవాడు. ఎప్పుడూ మంచిమార్కులు వస్తుండేవి. తనకి లెఖ్ఖలు రాకపోయినా పాఠాలు అర్థముకాకపోయినా చిరాకుపడక పట్టి మట్టిబుర్రఅనేవాడు ... అతనికలా చిరాకు తెప్పించడమంటే ఎందుకో చాలా సరదాగా వుండేది. కాని అతను తన కోసము ఎంతో శ్రమ పడేవాడు...ఎన్నో నోట్సులనుంచి గ్రంథాలనుంచి విషయ సేకరణ చేసేవాడు...యితర లెక్చరర్లు చెప్పే నోట్సు సంపాదించేవాడు ... అతని జ్ఞానము అతని వుత్సాహముచూస్తే తనకి ఎంతో ఆశ్చర్యముగా వుండేది... అతను యింటరు రాంకులో (*Rank*) ప్యాసయ్యాడు... తను మామూలు ప్యాసు. అయితే నేం, అతను దురదృష్టవంతుడు! దరిద్రుడు! అవకాశములేనందున సంసారభారము


కేశాలను కేశ సౌందర్యాన్ని

కేశవర్ధని





ఉదయాన్నే ఉపయోగించుటచే ముందును బాగా పెరిగి దినమంతా ప్రకాశవంతముగా ఉండును.

కేశవర్ధనితో

కేశవర్ధని ప్రొడక్ట్సు, కోయంబత్తూరు.

నేషనల్ సేల్సు & సర్వీసెస్ (సదరన్) లిమిటెడ్.

